క్లుప్తంగా

వైవీయూ ఐటీసెల్ డైరెక్టర్‌గా ఆచార్య శివప్రతాప్



వైవీయూ : వైవీయూ ఐటీ అండ్ నెట్‌వర్కింగ్ సెల్ డైరెక్టర్‌గా ఎర్త్‌సైన్స్ విభాగం ఆచార్యులు తుమ్మలకుంట శివ ప్రతాప్ నియమితులయ్యారు. ఈ స్థానంలో పనిచేసిన ఆచార్య ఎం.వి. శంకర్ పదవీకాలం పూర్తికావడంతో రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య నియా మక ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనకు వీసీ, రిజిస్ట్రార్ నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిలే దీక్షలు

కడప సెవెన్‌రోడ్స్/కడప ఎడ్యుకేషన్ : ఉద్యోగ, ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలపై తమ ఆందోళన ఉధృతం చేస్తామని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయకుమార్, మహేష్‌బాబు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. ఈ దీక్షల్లో యూటీఎఫ్ నాయకులు రవికుమార్, సుజాతరాణి, నరసింహారావు, చెన్నయ్య, డీఎం ఓబులేశు, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

ఘన నివాళి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: నగరంలోని సీపీఐ కార్యాలయంలో కమ్యూనిస్ట్ నేత కె.సుబ్బన్న 17వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర, నాయకులు నాగసుబ్బారెడ్డి, వెంకట శివ, సుబ్రమణ్యం, వేణు గోపాల్ , కేసీ బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

మీ సేవలు చిరస్మరణీయం



పదవీ విరమణ పొందిన ఎస్ఐ ఓబయ్యను సన్మానిస్తున్న ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

కడప అర్బన్: అంకితభావంతో పోలీసుశాఖకు మీరు అందించిన సేవలు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పదవీ విరమణ పొందిన కమాండ్ కంట్రోల్ ఎస్ఐ కె. ఓబయ్య, ఏ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ కె. ఓబుల్‌రెడ్డి లను ఎస్పీ ఘనంగా సన్మానించారు. జ్ఞాపిక అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఆర్ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, శివ రాముడు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పుశంకర్, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా వార్తలు నిరాధారం

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోగల ఆలయంలోని విగ్రహాలను ధ్వంసం చేసి ఆలయాన్ని తొలగించారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారమని కడప తహసీల్దార్ శివ రామిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. తమ కార్యాలయ ఆవరణలోని గుడితోపాటు గుడిలోని విగ్రహాలు భద్రంగా ఉన్నాయన్నారు. కొంతమంది ఇతర ప్రాంతాలకు చెందిన ఫోటోలతో తహసీల్దార్ గుడిని ధ్వంసం చేశారని అసత్య ప్రచారం చేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే అంశాలను నమ్మరాదని వివరించారు.

తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేం



వృద్ధులతో కలిసి కేక్ కట్ చేస్తున్న అంబవరం ప్రభాకర్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్ /కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను దైవ సమానులుగా భావించి సేవ చేయాలని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆజాద్‌నగర్‌లోగల బృంద ఫౌండేషన్ ఆధ్వర్యంలోని వృద్ధాశ్రమం 9 వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఎంత సేవ చేసినా వారి రుణం తీర్చలేమన్నారు. అనంతరం జిల్లాలోని పలు సేవా సంస్థల ప్రతినిధులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బాల సుబ్బయ్య, సుధారాణి, వికాస్ హరికృష్ణ, తాళ్ళపాక ఓబులేసు, గుండ్లకుంట రవి తదితరులు పాల్గొన్నారు.

కడపరాయుడి బ్రహ్మోత్సవాలకు వేళాయె..

దేవుని కడపలో బ్రహ్మోత్సవాల పోస్టర్లు విడుదల చేసిన అధికారులు

కడప కల్చరల్ : తిరుమలేశుని తొలిగడప దేవునికడప శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల పోస్టర్లను బుధవారం ఆలయ ప్రాంగణంలో సంబంధిత అధికారులు విడుదల చేశారు. తిరుమల–తిరుపతి దేవస్థానాల పరిధిలో ఉన్న ఈ ఆలయంలో టీటీడీ అధికారులు, డిప్యూటీ ఏఈఓ శివ ప్రసాద్ తొలి పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం డిప్యూటీ ఈఈఓ నగేష్‌బాబు, నటేష్‌బాబు తోపాటు టీటీడీకి చెందిన అన్ని సంబంధిత శాఖల అధికారులు పోస్టర్ విడుదలలో పాల్గొన్నారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, అర్చకులు కృష్ణమోహన్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 10 నుంచి 18వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉత్సవాల వివరాలు..

- 9న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ, 8 గంటలకు సేనాధిపతి ఉత్సవం
- 10న ఉదయం 10.30 గంటలకు తిరుచ్చి ధ్వజారోహణం, రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహనం
- 11న ఉదయం 9 గంటలకు సూర్యప్రభ వాహనం, రాత్రి 8 గంటలకు పెద్దశేష వాహనం
- 12న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి సింహ వాహనం
- 13న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి హనుమంత వాహనం
- 14న ఉదయం ముత్యపు పందిరి వాహనం, రాత్రి గరుడ వాహనం
- 15న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు గ్రామోత్సవం, రాత్రి 8 గంటలకు గజవాహన అలంకారం
- 16న ఉదయం 6.30 గంటలకు రథారోహణం , మధ్యాహ్నం 2 గంటల నుంచి రథోత్సవం, రాత్రి ధూళి ఉత్సవం
- 17న ఉదయం 10.30 గంటలకు సర్వభూపాల వాహనం, రాత్రి అశ్వవాహనం
- 18న వసంతోత్సవం, చక్రస్నానం, రాత్రి హంసవాహనం, ధ్వజా అవరోహణం
- 19న సాయంత్రం పుష్పయాగం



దేవుని కడప బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు ఊంజల సేవ, టీటీడీ అన్నమాచార్యుల ప్రాజెక్టు కళాకారుల అన్నమాచార్య కీర్తనలు, హరికథ నిర్వహిస్తారు.11వ తేదీ నుంచి ఉదయం 10.30 నుంచి ప్రతిరోజు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి ఎస్. ఫక్రుద్దీన్

కడప అర్బన్: కడప నగరంలోని ప్రభుత్వ బాలుర వసతిగృహంలో బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవాన్ని ప్రతి ఏడాది జనవరి 31న నిర్వహించుకుంటున్నామన్నారు. వీధి బాలల అభ్యున్నతికి, విద్యను ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం పలు చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రొహిబిషనరీ ఆఫీసర్ సి. చెన్నారెడ్డి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ పి. నారాయణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వివి సాంబశివరావు, డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జి. సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్ట్

కడప అర్బన్: కడప నగరంలోని బిల్టప్ సర్కిల్ సమీపంలో బెల్ట్‌షాపును నిర్వహిస్తున్న శ్రీనాథ్ అనే వ్యక్తిని తాలూకా సీఐ రాజా అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 60 క్వార్టర్ బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేయడంలో కృషిచేసిన ఎస్ఐ చంద్రమోహన్, హెడ్‌కానిస్టేబుల్ నరసింహులు, కానిస్టేబుల్ ఓబులేసులను సీఐ అభినందించారు.

కొవ్వొత్తులతో నివాళి

కడప కార్పొరేషన్: క్లాప్ ఆటో డ్రైవర్ ఆంజనేయులు మరణానికి నివాళులు అర్పిస్తూ బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛాంధ్ర క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కడప కార్పొరేషన్ కార్యాలయం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సీఐటీయూ నగర అధ్యక్షులు సుంకర రవి, డ్రైవర్ల కమిటీ నాయకుడు కిరణ్ మీడియాతో మాట్లాడారు. క్లాప్ ప్రోగ్రాం ఆటో డ్రైవర్లకు జీతాలు సక్రమంగా చెల్లించక పోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రొద్దుటూరులో క్లాప్ డ్రైవర్ అంజనేయులు కుటుంబ పోషణకు అప్పు చేశారని, వారి ఒత్తిడి తట్టుకోలేక అత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు కమిషనర్ ప్రవీణ్‌చంద్‌కు వినతి పత్రం సమర్పించారు.

విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాడని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని ఓబులంపల్లె, రామనపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రంతోపాటు వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రైతులు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న లక్ష్యంతోనే ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. పంట మొదలుకుని రైతుకు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు ప్రభుత్వం అన్ని రకాల సేవలను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ మాసీమబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర చిన్న పరిశ్రమల శాఖ డైరెక్టర్ చల్లా వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ చల్లా ప్రమీల, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మీ, మాజీ మండల ఉపాధ్యక్షుడు చంద్రబాబురెడ్డి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మమ్మ, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ అల్లి శ్రీరామమూర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

భూమి పూజ

చెన్నూరు : మండలంలోని ముండ్లపల్లె గ్రామపంచాయతీలో స్మశాన వాటిక దారి నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశానానికి దారిలేదని అక్కడి ప్రజలు తమదృష్టికి తీసుకురావడంతో జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.8 లక్షలు మంజూరు చేయించానన్నారు. రూ.4 లక్షలు స్మశాన దారికి, మరో రూ.4 లక్షలను గ్రామంలోని రహదారి పనులకు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పనులు పది రోజుల్లో పూర్తి అవుతాయన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే వెంటనే పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ అన్వర్ బాషా, గోసుల జనార్ధన్‌రెడ్డి, జిలాన్‌బాషా, రెడ్డిబాషా తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే

కమలాపురం : ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదేనని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ మస్తానయ్య, మాజీ సర్పంచ్ దేవదానం ఆధ్వర్యంలో బుధవారం 8వ వార్డులో, ఆర్‌వీఎస్ఆర్, కౌన్సిలర్ నిఖిల్‌రెడ్డి ఆధ్వర్యంలో 4వ వార్డులో ఇంటింటికి తిరిగి జగనన్నకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. పథకాలన్నీ తిరిగి రావాలంటే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను తిరిగి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రెడ్డి, సుధీర్, జంగంరెడ్డి, విశ్వం, బాబ్జీ, మధు, కృష్ణారెడ్డి, శంకర్‌రెడ్డి, పవన్, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

పెండ్లిమర్రి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు సంతృప్తిగా అందుతున్నాయని జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డిలు తెలిపారు. మండలంలోని రంపతాడు, గొందిపల్లె గ్రామ పంచాయతీల్లో రెండు టీమ్‌లుగా ఏర్పడి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్ననే సీఎంను చేసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహ మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి, సంజీవ్ వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణారెడ్డి, రామాంజనేయరెడ్డి, ధనుంజయరెడ్డి, రామగంగిరెడ్డి, సుబ్బారెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, సుబ్బయ్య, సిద్దారెడ్డి, నరసింహరెడ్డి, పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్‌సీపీతోనే అన్ని వర్గాలకు ప్రయోజనం

వల్లూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి మళ్లీ జగన్‌ను సీఎంగా చేసుకుందామని వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి తెలిపారు. మండలంలోని తోల్లగంగనపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని తోల్లగంగనపల్లె, నల్లపురెడ్డిపల్లె, ఎస్సీ కాలనీల్లో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పార్టీ నేతలతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, సర్పంచ్ రాజన్న, పార్టీ నేతలు చంద్రారెడ్డి, అయవారురెడ్డి, ఇందిరెడ్డి శంకర్ రెడ్డి, శివకుమార్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రాజు కుళాయప్ప, బాబా, కరీముల్లా, విశ్వనాథరెడ్డి, ఓబుల్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు నైపుణ్యం అందిపుచ్చుకోవాలి

వైవీయూ : విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని స్టెప్ సీఈఓ సి. సాయిగ్రేస్ సూచించారు. బుధవారం కడప నగరంలోని సెయింట్‌జోసఫ్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో స్టెప్ ఆధ్వర్యంలో 'వ్యక్తిత్వ వికాసం-కెరీర్ గైడెన్స్' అన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టెప్ సీఈఓ మాట్లాడుతూ విద్యార్థిదశలోనే జీవితంపై ఒక అవగాహనకు రావడంతో పాటు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. సానుకూల దృక్పథంతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాకారం చేసుకునేలా శ్రమించాలని కోరారు. జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఇమ్రాన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో కెరీర్‌గైడెన్స్‌పై అవగాహన కల్పించే ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్‌రావు, స్టెప్ మేనేజర్ వి.వి. సుబ్బారాయుడు, వి.వి. నారాయణ, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్టెప్ సీఈఓ సి. సాయిగ్రేస్

బీఈడీ అక్రమ ప్రవేశాలపై విద్యార్థి సంఘాల ఆందోళన

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని పలు బీఈడీ కళాశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు కల్పిస్తున్నారంటూ విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం ఆందోళన చేపట్టారు. వైవీయూలో పీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి. శివకుమార్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం బీఈడీ కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించక ముందే ప్రైవేట్ బీఈడీ కళాశాలల యాజమాన్యాలు ఇతర రాష్ట్రాల విద్యార్థులను చేర్చుకుంటున్నారన్నారు. ఇలాంటి కళాశాలలపై వైవీయూ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం వీసీ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, సీడీసీ డీన్ ఆచార్య రఘుబాబులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్‌యాదవ్, నాయకులు షాకీర్‌హుస్సేన్, స్వరూప్‌తేజ, గణేష్, సురేంద్రరెడ్డి, మనోజ్, చంద్రశేఖర్, రామకృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.



వీసీకి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఘన సన్మానం

కడప అర్బన్: కడప కేంద్రకారాగారంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ పదవీవిరమణ పొందిన సాంబశివరావు సేవలు అభినందనీయమని జైళ్లశాఖ రాయలసీమ డీఐజీ రాజేశ్వరరావు కొనియాడారు. బుధవారం రాత్రి కడప నగర శివార్లలోని కేంద్రకారాగారం ఆవరణలో డిప్యూటీ సూపరింటెండెంట్ సాంబశివరావు పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డీఐజీతోపాటు కడప కేంద్రకారాగారం సూపరింటెండెంట్ ఐఎన్‌హెచ్ ప్రకాష్, డిప్యూటీ సూపరింటెండెంట్ జవహర్‌బాబు, ఇంకా పదవీ విరమణ పొందిన జైళ్లశాఖ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

వీరపునాయునిపల్లె : మండలంలోని కీర్తిపల్లెలో నల్లనమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీల్లో 17 జతల ఎద్దులు పాల్గొనగా ఈ పోటీలను ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జున్‌రెడ్డిలు ప్రారంభించారు. ఆలయ ధర్మకర్త విజయ్‌కుమార్‌రెడ్డి వారికి ఘనంగా స్వాగతం పలికారు. పోటీల్లో మాసనపల్లె గ్రామానికి చెందిన శ్రీకాంత్‌రెడ్డి, సాకం బ్రహ్మానందరెడ్డి(కంబైన్స్) ఎద్దులు మొదటి బహుమతి, పెద్దశెట్టిపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసుల్‌రెడ్డి, చెంద్రాయుడు(కంబైన్స్) ఎద్దులు రెండవ బహుమతి, బెస్తవారిపల్లెకు చెందిన గాండ్లపల్లె జతిన్ విహాన్ ఎద్దులు మూడవ బహుమతి, బాలయ్యగారిపల్లె గ్రామానికి చెందిన దివిజారెడ్డి, చెంద్రాయుడు ఎద్దులు నాలుగవ బహుమతి సాధించాయి. మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, స్థానిక నాయకులు వాసుదేవరెడ్డి, సాంబశివారెడ్డి, ప్రతాప్‌యాదవ్, శ్రీనివాసుల్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరాతో.. మహిళలకు పండుగ

కమలాపురం : ఎన్నికల మెనిఫెస్టోను భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా భావించి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదేనని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక సీఎస్ఐ చర్చ్ మైదానంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాలకు ఆయన సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డితో కలసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని 800 సంఘాలకు చెందిన 7551 మంది సభ్యులకు రూ.6,53,29,250 ల మెగా చెక్కును ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతా 80 లక్షల మంది మహిళామణులు వైఎస్సార్ ఆసరాను పండుగలా నిర్వహించుకుంటున్నారన్నారు. ప్రభుత్వ పథకాలన్నీ ఒక ఎత్తైతే, ఆసరా పథకం ఒక ఎత్తు అన్నారు. ఇవే కాక మహిళల అభ్యున్నతి కోసం అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, సున్నా వడ్డీ తదితర పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. జగనన్న ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడని మీకు తెలుసని వచ్చే ఎన్నికల్లో జగనన్నను, తనను ఆశీర్వదించాలని కోరారు. సీకే దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జగనన్నకు ఓటే వేసి తిరిగి సీఎం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ భారతి, జడ్పీటీసీ సుమిత్రారెడ్డి, ఏసీ రఘునాథ్‌రెడ్డి, ఏపీఎం అపర్ణ, ఎంపీడీఓ జ్యోతి, కమిషనర్ రాముడు, మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, మస్తానయ్య, మహ్మద్ సాదిక్, చెన్నకేశవరెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, హిదాయత్, గఫార్, ఇర్ఫాన్, జావీద్, రాజారెడ్డి, క్రిష్టారెడ్డి సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



కమలాపురంలో మహిళలకు మోగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

అభినందన

వైవీయూ : కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కె.శ్రీవాణి, ఎ.విష్ణుప్రియలు ప్రతిష్టాత్మక నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో పాల్గొనడం అభినందనీయమని ప్రిన్సిపాల్ డా. వి. సలీం బాషా పేర్కొన్నారు. క్యాంపులో పాల్గొని కళాశాలకు విచ్చేసిన వలంటీర్లను ఆయన అభినందించారు. జనవరి 24 నుంచి 30వ తేదీ వరకు కర్నాటకలోని హొసగూడలో నిర్వహించిన క్యాంపులో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాల్లో చక్కటి ప్రదర్శన కనబరిచినట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. జి.విజయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

డీఎస్సీపై నిర్ణయం తీసుకోవడం హర్షణీయం

కడప ఎడ్యుకేషన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయుటకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయుటకు అంగీకరిస్తూ మంత్రివర్గంలో నిర్ణయం తీసుకోవడం హర్షనీయం అని ఏపీటీఎఫ్ అమరావతి జిల్లా నాయకులు సీవీ ప్రసాద్, చంగల్‌రెడ్డి, ఆలీఖాన్, ఈశ్వర్ చంద్ర అన్నారు. కాకపోతే అప్రెంటీస్ విధానం ద్వారా గౌరవ వేతనాన్ని చెల్లించేలా నిర్ణయం తీసుకున్నట్లు వస్తున్న వార్తలను ఖండిస్తున్నామన్నారు.

బహుమతులు ప్రదానం

వైవీయూ : జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం పురస్కరించుకుని ఇటీవల నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో రాణించిన కడప ప్రభుత్వ పురుషుల కళాశాల విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాలశాఖ అందించిన చెక్కులను ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్ విద్యార్థులకు అందజేశారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో రాణించిన విద్యార్థులు ఐ.నరసింహా, వి నరసింహా, ఎస్. హీనా, ఎం. చిన్మయ, వెంకటసాయిలకు చెక్కులను పంపిణీ చేశారు.

శిక్షణ ఫలాలు క్షేత్రస్థాయికి చేరాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఆచార్య రఘునాథరెడ్డి

వైవీయూ : శిక్షణలో పొందిన సమాచారం వలంటీర్ల ద్వారా క్షేత్రస్థాయికి చేర్చాల్సిన బాధ్యత ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లపై ఉందని వైవీయూ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి పేర్కొన్నారు. వైవీయూలో 'సైబర్ సెక్యూరిటీపై యువతకు అవగాహన' అన్న అంశంపై నిర్వహించిన మాస్టర్ ట్రైనర్ల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం బుధవారం నిర్వహించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైవీయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎన్. వెంకట్రామిరెడ్డి, ఆర్‌జీఎస్‌ఐవైడీ సాంకేతిక నిపుణులు సురేంద్రబాబు, బాలకృష్ణన్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

వీరపునాయునిపల్లె : మండలంలోని యు.రాజుపాలెం గ్రామంలో బుధవారం మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. అనంతరం షరీఫ్, రామసుబ్బయ్య, నాగయ్య, గంగరాజు, లక్ష్మీదేవి, చంద్రతోపాటు మరికొంతమందికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జగనన్న సురక్ష పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, కమలాపురం మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.